


సూర్య
www.suryaa.com

# ప్రజ్ఞ

suryaapragnamagazine@gmail.com

బుధవారం 14 మే 2025

పేజీలు 8



# దేవుడి సేవలో ఉద్యోగాలు...


ఎకానమి

ప్రజ్ఞ సంచిక కోసం

క్యూఆర్ కోడ్,
స్కాన్ చేయండి

తెలుగు

REASONING

ENGLISH


జాగ్రఫీ

సూర్య



ఎండోమెంట్ జాబ్స్ మరోసారి అందివస్తోన్న అవకాశం....

# దేవుడి సేవలో ఉద్యోగాలు...

**దేవాలయాలు సంస్కృతికి సజీవ సాక్ష్యాలు. ఒక దేశపు జీవన ప్రతిబింబాలు. మన దేశంలోని ప్రతి దేవాలయం ఒక పాఠశాల. దేవాలయాలపై చెక్కి ఉన్న శిల్పాలు రామాయణ, మహాభారత కథలకు కొన్ని వేల ఏళ్ళ సాక్ష్యాలు. ఇలాంటి దేవాలయాల పాలనా నిర్వహణలో పనిచేసే అధికారులు ఎంతటి అదృష్టవంతులు. భగవంతుడికి భక్తుడికి అనుసంధానంగా ఉంటూ సమాజంలో దార్మికతను పెంచి పోషించే ఉద్యోగ ధర్మాన్ని ఎవరు మాత్రం కాదంటారు?**

అచ్చం ఇలాంటి అవకాశం ఆంధ్రరాష్ట్రంలో మీ ముందుకు రాబోతోంది. ఎండోమెంట్‌శాఖ కింద అంటే దేవాదాయ ధర్మాదాయ శాఖ వివిధ కేటగిరీల్లో 137 ఉద్యోగాలకు నోటిఫికేషన్ తీసుకొని రాబోతోంది. సాక్షాత్తు ముఖ్యమంత్రిగారే ఈ విషయాన్ని చెబుతూ సత్వరం భర్తీ చేయాలని ఉద్యోగాల జాబితాలో వీటని చేర్చండి అన్నారు. దీనితో ఈ ఉద్యోగాల సాధన కొరకు యువత ప్రిపరేషన్ సన్నాహాలు ప్రారంభించారు.

**ఎన్ని వేకెన్సీలు, ఏమిటి?**

డిప్యూటీ కమిషనర్ పోస్టులు 6, సహాయ కమిషనర్ (అసిస్టెంట్ కమిషనర్) పోస్టులు–5, గ్రేడ్ వన్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌లు (ఇ.ఓ.లు)–6, గ్రేడ్–3 ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పోస్టులు–104, జూనియర్ అసిస్టెంట్ పోస్టులు–16, మొత్తం కలిపి 137 ఉద్యోగాలను డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ విధానంలో భర్తీ చేస్తారు.

**భర్తీ ప్రక్రియ ఎలా ఉంటుంది?**

గతంలో 2021లో 60 గ్రేడ్–3 ఇ.ఓ. పోస్టులకు గాను వచ్చిన నోటిఫికేషన్ ప్రకారం (24/2021) స్క్రీనింగ్ టెస్ట్ జులై 24, 2022న నిర్వహించడం జరిగింది. మెయిన్స్ ఫిబ్రవరి 17, 2023న నిర్వహించారు. ఫలితాలు ఏప్రిల్ 12, 2023న ఇచ్చారు. అంటే ఎండోమెంట్ గ్రేడ్–3 ఇ.ఓ. 104 ప్రస్తుతపు పోస్టులకు గాను (మిగిలిన పోస్టుల గురించి చివరలో చెపుతాను) మొదట ప్రిలిమినరీ పరీక్ష 150 మార్కులకు గాను ఉంటుంది. ఇందులో 50 మార్కులు జనరల్ స్టడీస్ మరియు మెంటల్ ఎబిలిటి, మిగిలిన 100 మార్కులకు గాను హిందూ ఫిలాసఫీ & టెంపుల్ సిస్టం సిలబస్ పై ప్రశ్నలు ఉంటాయి.

మెయిన్స్‌కి వచ్చేటప్పటికి జనరల్ స్టడీస్ & మెంటల్ ఎబిలిటీ 150 మార్కులకు మరియు హిందూ ఫిలాసఫి & టెంపుల్ సిస్టం మరో 150 మార్కులకి గాను మొత్తం 300మార్కులకి ఉంటుంది. ప్రిలిమ్స్‌లోను మెయిన్స్‌లోను నెగెటివ్ మార్కింగ్ ఉంది. ప్రతి రాంగ్ ఆన్సర్‌కి 1/3 మార్కుని కోల్పోతారు.

గత నోటిఫికేషన్ ప్రకారం పరీక్షల్లో ఓపెన్ కేటగిరి మరియు ఇ.డబ్ల్యు.ఎస్. అభ్యర్థులు 40% మరియు బాక్‌వర్డ్ క్లాస్ అభ్యర్థులు 35%, ఎస్.సి., ఎస్.టి మరియు పి.హెచ్.సి. అభ్యర్థులు 30% మార్కులు మెయిన్స్ పరీక్షలో సాధించి ఉండాలి.

**ఏజ్ ఎంతివ్వవచ్చు?**

24/2021 గత నోటిఫికేషన్ ప్రకారం 01–07–2021 నాటికి వయస్సును ఓపెన్ కేటగిరి అభ్యర్థులకు 18–42గా నిర్ణయించారు. మరి ఈ సారి ఉద్యోగార్థుల విన్నపాల మేరకు 18–44 ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. నిర్ణయం ప్రభుత్వానిదే.

ఇక రిజర్వేషన్ కేటగిరి అభ్యర్థులకి ఎస్.సి., ఎస్.టి, బి.సి. మరియు ఇ.డబ్ల్యు.ఎస్. అభ్యర్థులకు 5 సంవత్సరాలు, ఫిజికల్లీ ఛాలెంజ్డ్ పర్సన్స్‌కి 10 సంవత్సరాలు ఏజ్ రిలాక్సేషన్ ఇచ్చారు. ఈ ఏజ్‌ల వారికి ఇప్పుడు కూడా ఇదే ఉండవచ్చు. ఇంకా ఎక్స్ సర్వీస్‌మెనకి 3 సంవత్సరాలు, ఎస్.సి. వారికి 3 సంవత్సరాలు, ఏ.పి. స్టేట్ ఎంప్లాయిస్‌కి 5 సంవత్సరాలు.

**ఎవరు అప్లయి చేయాలి? :**

తప్పనిసరిగా డిగ్రీ విద్యార్హతగా నిర్ణయించారు. అయితే ఇవి హిందూ దేవాదాయ శాఖలోని ఉద్యోగాలు కనుక దరఖాస్తు చేసుకొనే అభ్యర్థులు తప్పనిసరిగా హిందు మతానికి చెంది హిందు మతాన్ని ఆచరిస్తూ ఉండాలి.( Candidates shall profess Hindu Religion as per Sub Section (4) Selection 29 of the A.P. Charitable and Hindu Religion Institutions and Endowment Act 30/87).

**జీతం :**

గత నోటిఫికేషన్‌లో ఇచ్చినట్లుగా ఎండోమెంట్ గ్రేడ్–3 ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌కి పే స్కేలు 16,400 నుండి 49,870 రూపాయలు వరకు ఉన్నది.

**ప్రిలిమ్స్ కమ్ మెయిన్స్ కాకుండా...**

ఎండోమెంట్ ఎగ్జాం సిలబస్ ప్రిలిమ్స్‌కి మరియు మెయిన్స్‌కి ఒకటే ఉన్నది. వేరే లేదు. కనుక ప్రిలిమ్స్ కమ్ మెయిన్స్‌కి బదులుగా ఒక పరీక్ష 300 మార్కులకు పెడితే బాగుంటుంది. ప్రిలిమ్స్ మెయిన్స్ అంటూ విపరీతమయిన కాలహరణం జరుగుతున్నది. కనుక ఒకటి పరీక్ష జనరల్ స్టడీస్ 150 మార్కులు మరియు హిందూ ఫిలాసఫీ టెంపుల్ సిస్టం 150మార్కులకి పెడితే బాగుంటుంది. ప్రిలిమ్స్ వల్ల ఉద్యోగార్థులను వడపోసే బదులు, అదేదో ఒకే ఎగ్జాంలో ప్రతిభ కల వారిని ఎంపిక చేసుకొని ఉద్యోగాలు ఇవ్వవచ్చును. ఒకసారి ప్రభుత్వం ఈ విన్నపాన్ని గమనించవలసినదిగా కోరుకుంటున్నాను.

**దేవాదాయ ధర్మాదాయ శాఖ వివిధ కేటగిరీల్లో 137 ఆఫీసర్ ఉద్యోగాలకు నోటిఫికేషన్ తీసుకొని రాబోతోంది. భగవంతుడికి భక్తుడికి అనుసంధానంగా ఉంటూ, దేవుని సేవలో తరిస్తూ, సమాజంలో దార్మికతను పెంచి పోషించే ఉద్యోగం పొందటం నిజంగా అదృష్టమే కదా.. మరెందుకు ఆలస్యం వెంటనే ప్రిపరేషన్ ప్రారంభించండి..**



**గ్రేడ్–3 ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (ఇ.ఓ) విధులు :**

దేవాలయపు పరిపాలనాధికారులలో గ్రేడ్–3 ఇ.ఓ. పాత్ర చాలా ముఖ్యమైనది.

ఎ) హిందూ దేవాలయాల, ఇతర ధార్మిక సంస్థల నిర్వహణ

బి) దేవాలయాలు మరియు ఇతర ధార్మిక సంస్థల ఆస్తులను కాపాడడం, కబ్జాకి గురికాకుండా చూసుకోవడం.

సి) సరియగు ఆదాయ వ్యయాల నిర్వహణ.

డి) దేవాలయాల అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనల తయారీ.

ఇ) ధార్మిక సంస్థల మధ్య వివాదాల పరిష్కారానికి కృషి

ఎఫ్) కార్పస్ ఫండ్ నిర్వహణ, ఇందులోంచి సరియగు రీతిలో ఖర్చు చేయడం మరియు సిబ్బంది జీత భత్యాలు.

**నెగెటివ్ థాట్స్‌కి వెళ్ళకండి...**

జీవితంలో ఫ్రస్టేషన్ అనేది ఏదో ఒక దశలో అందరికీ ఉంటుంది. అంతమాత్రం చేత జీవితం అయిపోదు. ఒకదాని వెంబడి మరొకటి అవకాశాలు వస్తూనే ఉంటాయి. ముందు మైండ్ సెట్ మార్చండి. మీరు నెగెటివ్ అప్రోచ్‌లో ఉన్నంతవరకు జాబ్ రాదు. సోషల్ మీడియా సమాచారాన్ని తగ్గించుకొని ప్రిపరేషన్ సబ్జెక్ట్ సమాచారాన్ని పెంచుకోండి. సరే గ్రూప్–2 మిస్ అయింది. మరో పక్క కోర్టులో జాబ్స్‌కి నోటిఫికేషన్ వెలువడింది. ఇంకో పక్క డిఎస్సీ పదహారు వేల ఉద్యోగాలకి పరీక్షలు జరగబోతున్నాయి. ఇంతలోనే ప్రభుత్వం అందించిన మరో తీపి కబురు ఎండోమెంట్ ఉద్యోగాలు. ఏదో ఒక ఆపర్చ్యునిటీ వస్తూనే ఉంటుంది. వీటికి లాంగ్‌టర్మ్ కూర్చోవాలి. మన వాళ్ళకి ఎలా ఉంటుందంటే రాయగానే జాబులు రావాలి. వస్తాయి గానీ నీ వద్ద సబ్జెక్ట్ సత్తా ఏది..? పేపర్ ఎలా ఇచ్చినా రాసే కెపాసిటీ ఏది..? జాబ్ లు మా జోన్‌లో మూడే ఉన్నాయి అని ఒకరు, లేదు రెండే ఉన్నాయని మరొకరు మీనమేషాలు లెక్కిస్తూ కూర్చుంటారు. ఆ నోటిఫికేషన్‌లేమో రైలు బండి లాగా వస్తాయి. ప్రతిభావంతులను పికప్ చేసుకుంటాయి, వెళ్ళిపోతాయి. మనం మాత్రం రైల్వే ప్లాట్‌ఫాం మీదే ఉండిపోతాం. రైలు ఎక్కము. కారణం నెగెటివ్ ఆలోచనలు, నెగెటివ్ సమూహాలతో స్నేహాలు, నెగెటివ్ మైండ్ నిండా నింపుకోవడం. మీరు సరే, మరి జాబ్ కొడుతున్నవాళ్ళకి అదృష్టం కొంత శాతం మాత్రమే. కనుక కష్టపడండి, కూర్చోండి–చదవండి–మంచి మెంటర్‌ల క్లాసులు తీసుకోండి, ఉపయోగించు కోండి – జాబ్ కొట్టండి.



హిస్టరీ రఫీసార్
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

**ప్రిలిమ్స్ , మెయిన్స్ సిలబస్**

ప్రిలిమ్స్ , మెయిన్స్ సిలబస్ ఒకటే. కాకపోతే మార్కుల వెయిటేజ్ మారుతోంది. ప్రిలిమ్స్‌లో ఒక పేపర్ ఉంది. మెయిన్స్‌లో రెండు పేపర్లుంటాయి.

**పేపర్ -1**

**1. జనరల్ స్టడీస్**

(ప్రిలిమ్స్ 50 మార్కులు), (మెయిన్స్ 150 మార్కులు)

1. ది నేషనల్, ఇంటర్‌నేషనల్, లోకల్ కరంట్ ఎఫైర్స్
2. జనరల్ సైన్స్ & టెక్నాలజీ
3. ఆధునిక భారతదేశ చరిత్రతో పాటు ఆధునిక ఆంధ్రదేశ చరిత్ర
4. ఇండియన్ పాలిటీ మరియు గవర్నెన్స్
5. ఎకనమిక్ డెవలప్‌మెంట్ ఇండియా & ఎ.పి.
6. ఫిజికల్ జాగ్రఫీ మరియు ఇండియా, ఎ.పి. జాగ్రఫి
7. డిజాస్టర్ మేనేజ్‌మెంట్
8. సస్టైన్ డెవలప్‌మెంట్ & పర్యావరణం
9. లాజికల్ రీజనింగ్, ఎనలైటికల్ ఎబిలిటి & డాటా ఇంటర్‌ప్రిటేషన్
10. డేటా ఎనాలసిస్
11. బైఫర్‌కేషన్ ఆఫ్ ఎ.పి. యాక్ట్ 2014

**పేపర్ -2**

**2. హిందూ ఫిలాసఫీ మరియు టెంపుల్ సిస్టం**

(ప్రిలిమ్స్ 100 మార్కులు, మెయిన్స్ 150 మార్కులు

ఇందులో

1) పూర్తిగా రామాయణం (బేసిక్ నాలెడ్జ్)
2) పూర్తిగా మహాభారతం (బేసిక్ నాలెడ్జ్)
3) పూర్తిగా భాగవతం (బేసిక్ నాలెడ్జ్)
4) పురాణాలు
5) ఆగమశాస్త్రం
6) హిందూ పండగలు
7) పూర్తిగా వేద సాహిత్యం
8) హిందూ తాత్విక చింతన (శైవం శాఖలు), (వైష్ణవం శాఖలు), శంకరాచార్య, రామానుజాచార్య, మధ్వాచార్య, బసవేశ్వర.
9) హిందూ ఫామిలీ – దత్తత – సమాజం. వారసులు.
10) దేవాలయపు ఆదాయం, నిధులు (సెక్షన్ 57, 30/87 ఎండోమెంట్ చట్టం)
11) గ్రేడ్–3 ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ విధులు (సెక్షన్ 29) ఎ.పి. ఎండోమెంట్ చట్టం 30/87
12) భూ రికార్డుల ప్రాథమిక పరిజ్ఞానం ముఖ్యంగా ఎండోమెంట్ భూముల రికార్డుల రక్షణ సెక్షన్ 75 నుండి 86 (చట్టం 30/87)

# ఎకానమి

## APPSC, TGPSC గ్రూప్-1, 2 JL, DL

## పేదరికం – ప్రాక్టీస్ బిట్స్



(గతవారం తరువాయి)

**13. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం 2009 సంవత్సరంలో ఏ కొత్త పేరుతో మార్చబడింది?**
ఎ. దీన్ దయాళ్ ఉపాధ్యాయ జాతీయ ఉపాధి హామీ చట్టం
బి. ప్రధానమంత్రి గ్రామీణ ఉపాధి హామీ చట్టం
సి. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం
డి. జాతీయ ఉపాధి హామీ చట్టం
జవాబు : సి

**14. ఈ క్రింది వానిలో దేనిని ప్రోత్సహించడానికి స్టాండ్ – అప్ ఇండియా – పథకాన్ని ప్రారంభించారు?**
ఎ. గ్రామీణ మౌలిక సదుపాయాల విస్తరణ
బి. విద్య, ఆరోగ్యం మరియు పారిశుద్ధ్యం మెరుగుదల
సి. మహిళలు మరియు యస్.సి., యస్.టి., పారిశ్రామిక వేత్తలకు ఆర్థిక ప్రోత్సాహం
డి. పట్టణ ప్రాంతాల్లో నైపుణ్యాభివృద్ధిని పెంపొందించడం
జవాబు : సి

**15. 'స్కిల్ ఇండియా' ప్రచారం ఏ ప్రధాన సవాలును పరిష్కరించడానికి ప్రారంభించబడినది?**
ఎ. గ్రామీణ పేదరికం
బి. పట్టణ నిరుద్యోగం
సి. మౌలిక సదుపాయాల లోటు
డి. నైపుణ్యం అసమతుల్యత.
జవాబు : డి

**16. సూక్ష్మ పరిశ్రమలు మరియు చిన్న వ్యాపారాల అభివృద్ధికి ఋణ సౌకర్యం అందించే పథకం ఏది?**
ఎ. ప్రధానమంత్రి ముద్రా యోజన
బి. ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన
సి. స్టార్టప్ ఇండియా
డి. నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ ఫండ్
జవాబు : ఎ

**17. ఈశాన్య రాష్ట్రాల్లో నూతన పరిశ్రమల స్థాపన మరియు ఉపాధి కల్పన కోసం ఆర్థిక సహాయం అందించడం కోసం ఈ పథకం దృష్టి సారిస్తోంది.**
ఎ. ఈశాన్య ఉపాధి కల్పనా కార్యక్రమం
బి. ఈశాన్య పారిశ్రామిక అభివృద్ధి పథకం
సి. నార్త్–ఈస్ట్ ఎంప్లాయిమెంట్ ప్రమోషన్ స్కీమ్
డి. నార్త్–ఈస్ట్ స్కిల్ డెవలప్‌మెంట్ స్కీమ్
జవాబు : బి

**18. సామాజిక-ఆర్థిక కులగణన (2011) ప్రకారం భారతీయ కుటుంబాల్లో ఎంతశాతం గ్రామీణ ప్రాంతాలున్నాయి?**
ఎ. 72.4% బి. 73.4%
సి. 74.3% డి. 75.4%
జవాబు : బి
వివరణ : భారతదేశంలో కుటుంబాల సంఖ్య – 24.4 కోట్లు
గ్రామీణులు – 17.9 కోట్లు (73.41%)
అర్బన్లు – 6.5 కోట్లు (26.6%)
సుమారుగా 3 గ్రామీణ కుటుంబాలలో 1 కుటుంబానికి భూమి లేదు.
ఉద్యోగాలు లేని కుటుంబాలు – 90%
గ్రామీణ పేదరికం – 25.7%
కనీసం 1 గ్రాడ్యుయేట్ ఉన్న కుటుంబాల సంఖ్య – 3.4%
అత్యధిక గ్రాడ్యుయేట్లు ఉన్న రాష్ట్రం – ఢిల్లీ

**19. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ & పంచాయతీ రాజ్ ఎక్కడ ఉంది?**
ఎ. హైదరాబాద్ బి. ఢిల్లీ
సి. గ్యాంగ్‌టక్ డి. కాన్పూర్
జవాబు : ఎ

**20. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎన్ఆర్ఇజిఎ) కు సంబంధించి కేంద్రం మరియు రాష్ట్రం ఏ నిష్పత్తిలో నిధులు సమకూర్చుతాయి?**
ఎ. 50:50 బి. 75:25
సి. 90:10 డి. 60:40
జవాబు : సి

**21. స్వర్ణ జయంతి షహరీ రోజ్‌గార్ యోజన ప్రధానంగా ఎలాంటి అవకాశాలను సృష్టించడం లక్ష్యంగా పెట్టుకుంది?**
ఎ. పట్టణ ప్రాంతాల్లో స్వయం ఉపాధి మరియు వేతన ఉపాధి
బి. పట్టణ ప్రాంతాల్లో మాత్రమే స్వయం ఉపాధి
సి. పట్టణ ప్రాంతాల్లో మాత్రమే వేతన ఉపాధి
డి. గ్రామీణ ప్రాంతాల్లో స్వయం ఉపాధి మరియు వేతన ఉపాధి
జవాబు : ఎ

**22. స్వర్ణ జయంతి షహరీ రోజ్‌గార్ యోజన సెప్టెంబర్ 24, 2013న ఏ పథకం ద్వారా భర్తీ చేయబడింది?**
ఎ. దీన్ దయాళ్ అంత్యోదయ యోజన – జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్
బి. దీన్ దయాళ్ అంత్యోదయ యోజన – జాతీయ పట్టణ జీవనోపాధి మిషన్
సి. జవహర్‌లాల్ నెహ్రూ అర్బన్ రెన్యువల్ మిషన్
డి. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అర్బన్ మిషన్
జవాబు : బి

**23. 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమం ప్రారంభమైనది?**
ఎ. జనవరి 2014 బి. సెప్టెంబరు 2014
సి. నవంబరు 2014 డి. సెప్టెంబరు 2016
జవాబు : బి

**24. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన ప్రస్తావనతో క్రింది ప్రకటనలను పరిశీలించండి?**
ఎ. ఈ పథకం కింద రైతులు సంవత్సరంలో ఏ సీజన్‌లో పండించిన ఏ పంటకైనా ఏకరూప ప్రీమియం రెండు శాతం చెల్లించవలెను.
బి. అకాల వర్షాలు మరియు తుఫానుల వల్ల పంట నష్టాలను ఈ పథకం భర్తీ చేస్తుంది.
సి. ఈ పథకం ఫిబ్రవరి 18, 2016న ప్రారంభించబడినది.
డి. వన్ నేషన్ – వన్ స్కీమ్ థీమ్‌కు అనుగుణంగా ఈ పథకం రూపొందించబడినది.
పైన ఇచ్చిన స్టేట్‌మెంట్‌లలో ఏది సరైనది?
1. ఎ మాత్రమే 2. సి మరియు డి
3. ఎ,బి,సి మరియు డి 4. బి మాత్రమే
జవాబు : 3

**24. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన ప్రస్తావనతో క్రింది ప్రకటనలను పరిశీలించండి?**
ఎ. ఈ పథకం కింద రైతులు సంవత్సరంలో ఏ సీజన్‌లో పండించిన ఏ పంటకైనా ఏకరూప ప్రీమియం రెండు శాతం చెల్లించవలెను.
బి. అకాల వర్షాలు మరియు తుఫానుల వల్ల పంట నష్టాలను ఈ పథకం భర్తీ చేస్తుంది.
సి. ఈ పథకం ఫిబ్రవరి 18, 2016న ప్రారంభించబడినది.
డి. వన్ నేషన్ – వన్ స్కీమ్ థీమ్‌కు అనుగుణంగా ఈ పథకం రూపొందించబడినది.
పైన ఇచ్చిన స్టేట్‌మెంట్‌లలో ఏది సరైనది?
1. ఎ మాత్రమే 2. సి మరియు డి
3. ఎ,బి,సి మరియు డి 4. బి మాత్రమే
జవాబు : 3

**25. ప్రధానమంత్రి కృషి సించాయి యోజనను భారత ప్రభుత్వం ఇటీవల ఏ ప్రయోజనం కోసం ప్రారంభించబడింది?**
ఎ. వ్యవసాయం మరియు నీటి వినియోగ సామర్థ్యాన్ని మెరుగుపరచడం.
బి. భారతీయ యువతకు పరిశ్రమకు సంబంధించిన నైపుణ్య శిక్షణను పెంపొందించడం.
సి. మహిళా పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించడం.
డి. ఇన్నోవేషన్ & స్టార్టప్‌ల వృద్ధి కోసం బలమైన పర్యావరణ వ్యవస్థను నిర్మించడం.
జవాబు : ఎ

**26. మురికివాడల్లోని ప్రజల జీవన స్థితిగతులను మెరుగుపరచడానికి ప్రారంభించిన కార్యక్రమం ఏది?**
ఎ. గ్రామీణ ఆవాస్ యోజన
బి. రాజీవ్ ఆవాస్ యోజన
సి. ప్రధానమంత్రి ఆవాస్ యోజన
డి. వాల్మీకి అంబేద్కర్ ఆవాస్ యోజన
జవాబు : డి

**27. వృద్ధులకు ఆర్థిక మద్దతు ఇవ్వడానికి ప్రభుత్వం ప్రారంభించిన పథకం ఈ క్రింది వానిలో ఏది?**
ఎ. ఎన్ఎస్ఎపి బి. పిఎమ్‌జివై
సి. పిఎమ్ఆర్‌వై డి. జెఆర్‌వై
జవాబు : ఎ
వివరణ : ఎన్ఎస్ఎపి అంటే నేషనల్ సోషల్ అసిస్టెన్స్ ప్రోగ్రామ్
ఈ కార్యక్రమం జులై 28, 1995న ప్రకటించబడినది మరియు ఆగష్టు 15, 1995 నుండి అమలులోకి వచ్చింది.
ఈ పథకం భారత రాజ్యాంగంలోని డైరెక్టివ్ ప్రిన్సిపల్స్ ఆఫ్ స్టేట్ పాలసీకి అనుగుణంగా ప్రవేశపెట్టబడింది.
ఎన్ఎస్ఎపి యొక్క ఉప పథకాల్లో ఒకటి ఇందిరాగాంధీ జాతీయ వృద్ధాప్య పెన్షన్ పథకం.
ఈ పథకం కింద 60 సం.లు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న పౌరులు నెలవారీ పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకోవటానికి అర్హులు.
ప్రస్తుతం ఎన్ఎస్ఎపిలో ఇందిరాగాంధీ జాతీయ వృద్ధాప్య పెన్షన్ పథకం, ఇందిరాగాంధీ జాతీయ వితంతు పెన్షన్ పథకం, ఇందిరాగాంధీ జాతీయ వికలాంగుల పెన్షన్ పథకం, జాతీయ కుటుంబ ప్రయోజన పథకం మరియు అన్నపూర్ణ ప్రయోజన పథకం ఉన్నాయి.
2007లో దారిద్ర్యరేఖకు దిగువున ఉన్న వ్యక్తులందరికీ ఈ పథకం విస్తరించబడినది.

**28. ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రామ్ ఆఫ్ ఇండియా యొక్క కొత్త పేరు ఏమిటి?**
ఎ. జాతీయ గ్రామీణ ఉపాధి కార్యక్రమం
బి. ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్
సి. జవహర్ రోజ్‌గార్ యోజన
డి. గ్రామీణ భూమిలేని ఉపాధి హామీ కార్యక్రమం.
జవాబు : ఎ

**29. అంత్యోదయ అన్న యోజన ఏ సంవత్సరంలో పరిచయం చేయబడింది?**
ఎ. 2000 బి. 2001
సి. 2003 డి. 2005
జవాబు : ఎ
వివరణ :
ఈ పథకం 2000లో అమలు చేయబడింది.
అంత్యోదయ అన్న యోజన (ఎఎవై) అనేది ప్రజా పంపిణీ వ్యవస్థ
పేద కుటుంబాలకు సబ్సిడీ ధరలకు ఆహారం, ఇతర వస్తువులను అందిస్తుంది.
ఆహార భద్రత మరియు ఆకలిని తగ్గించడం ఈ పథకం ప్రధాన లక్ష్యం.
డిసెంబర్ 25, 2000 సంవత్సరంలో ఎన్‌డిఎ ప్రభుత్వం ప్రవేశపెట్టిన తర్వాత ఇది దేశంలో రాజస్థాన్‌లో మొదటిసారిగా వినియోగంలోకి వచ్చింది.
ఈ పథకం కింద అర్హులైన అన్ని కుటుంబాలకు ప్రతినెల 35 కేజీల బియ్యం అందుతాయి.
గోధుమలు కిలోకు రూ.3/–, బియ్యం కిలోకు రూ. 2/–కి అందించబడతాయి.

**30. కింది మూడు రాష్ట్రాలలో ఏవి అత్యంత పేద రాష్ట్రాలుగా పరిగణించబడుతున్నాయి?**
ఎ. మధ్యప్రదేశ్, హర్యానా, జార్ఖండ్
బి. ఛత్తీస్‌ఘఢ్, జార్ఖండ్, మధ్యప్రదేశ్
సి. జార్ఖండ్, బీహార్, ఉత్తరప్రదేశ్
డి. బీహార్, మధ్యప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్
జవాబు : సి



ఎం.అన్నారెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ
హనుమకొండ.

సూర్య
బుధవారం | మే 14 | 2025

# GENERAL ENGLISH for All Competitive Exams




# Prepositions

## PREPOSITIONS

1.The stone came rolling ----------- the hill.
Fill in the blank with the correct option.
a) with b) about
c) into d) down

2. Education --------- discipline is useless.
Fill in the blank with the appropriate option.
a) through b) within
c) with d)without

3. The president has presided ------------- the meeting.
Choose the correct option to complete the following sentence.
a) over b) by
c) from d) of

4.India adopted the policy ----------- non-alignment in order to steer clear through the cold war.
Choose the suitable word to complete the sentence
a) of b) to
c) for d) with

5. The police shot dead a man accused ------------ murdering the aged couple in the suburb of the city.
a) of b) with
c)over d) into

6. The merchant said ," If you agree -------- the proposal . I shall give you my horse."
Choose the appropriate word to complete the sentence.
a) in b) over
c) up d) to

7. The unemployed man tired ------ not being able to feed his family, and decided to move to the city.
a) of b) on
c) with d) in

8. The family has been living in London ------------ 2010
Choose the appropriate word to complete the sentence.
a) for b) since
c) during d) in

9.The child was born --------------- Monday.
Choose the correct option to complete the sentence.
a) of b) on
c) with d) in

10. Time and tide wait --------- None.
Choose the appropriate word to complete the sentence.
a) since b) for
c) during d) in

11. Presently , the daughter is looking ------------- Her parents.
Choose the correct option to complete the sentence.
a) about b) after
c) with d) on

12. He does yoga ----------- the morning .Choose the appropriate word to complete the sentence.
a) over b) up
c) in d) with

13. Sri Ramani is senior ------------- Sri Charani.
Choose the correct option to complete the sentence.
a) than b) then
c) to d) over

14. The two friends are still talking to each other -------------- the phone
Choose the appropriate word to complete the sentence.
a) in b) on
c) through d) with

15. The project will have been completed --------- 2026.
Choose the appropriate word to complete the sentence.
a)in b) since
c) over d) by

16. The new Government decided to waive -------- the agriculture loans.
Choose the correct option to complete the sentence.
a)of b) off
c) about d) out

17. He works ------- 7 a.m to 5 p.m
Choose the correct preposition to till in the given blank.
a) with b) from
c) between d) for

18. She has decided to confide ----------- her doctor.
Choose the correct preposition to fill in the given blank.
a) about b) for
c) in d) at

19. a good judge never searches -------- - the conclusion. \
Choose the correct preposition.
a) for b) in
c) about d) to

20. Science and technology is now considered ------- be the instruments of all comforts and prosperity.
Choose the correct preposition.
a)of b) for
c) to d) by

21. The president has presided ---------- the meeting.
Choose the correct option to complete the following sentence.
a)over b) by
c) from d) of

22.India adopted the policy -------- non- alignment in order to steer clear through the cold war.
Choose the suitable word to complete the sentence.
a)of b) to
c) for d) with

23. The office is open ------------- Monday and Saturday .
Choose the suitable word to complete the sentence.
a) between b) from
c) over d) to

24. The stone came rolling ------------- the hill.
Fill in the blank with the correct option.
a) with b) about
c) into d) down

25. He has been reading -------3 o'clock.
a) since b) for
c) from d) at

26. I am annoyed ------ him -------- what he has done to us.
Choose the correct answer to complete the sentence:
a) with, for b) for, with
c) with, from d) for, from

27. Choose the correct word to fill in the blank john is afraid -------- dogs
a)of b) about
c) to d) towards

28. I don't like those bangles; ----------- they are too expensive.
Identify the correct option to fill in the blank.
a) besides b) beside
c) apart from d) in addition

29. He is arriving ------- the 3.15 train.
Choose the correct preposition to fill in the blank.
a) in b) on
c) with d) to

30. Choose the correct word to fill in the blank in the sentence.
We went -------- the market last Sunday
a) up b) onto
c) to d) off

31. There is a small park ---------- the top of the hill.
Fill in the blank with the correct preposition
a) at b) to
c) on d) in

32. The host is looking forward --------- seeing the guest .
Choose the CORRECT word to complete the sentence.
a) in b)to
c) about d) on

33. You can only come in ------ a few minutes.
Choose the appropriate word to fill in the blank.
a) for b) during
c) within d) since

34. Identify the correct preposition and the article to full in the blanks in the sentence:
Let's go -------hillock.---------
a)about … an b) onto….a
c) atop……an d) up….the

**KEY**

| | | | |
|---|---|---|---|
| 1. (d) | 2. (d) | 3.(a) | 4.(a) |
| 5.(a) | 6.(d) | 7.(a) | 8.(b) |
| 9.(b) | 10.(b) | 11.(b) | 12.(c) |
| 13.(c) | 14.(b) | 15.(b) | 16.(b) |
| 17.(b) | 18.( c) | 19.(a) | 20.(c) |
| 21.(a) | 22.(a) | 23.(a) | 24. (d) |
| 25.(a) | 26.(a) | 27.(a) | 28.(a) |
| 29.(b) | 30.(c) | 31.(a) | 32.(b) |
| 33.(a) | 34.(d) | | |

KVR Sir,
KVR English Academy app
Cell 9391057113



# ఆపరేషన్ 'సిందూర్'

OPERATION SINDOOR

**2025 ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు ఒక్కసారిగా దాడి చేసి పర్యాటకులను వారి మతం అడిగి మరీ కాల్చి చంపేశారు. హిందూ మహిళలు తమ కళ్ల ముందే భర్తలను కోల్పోయి రోదించారు. టెర్రరిస్టులు సృష్టించిన రక్తపాతం తాలూకు విషాద దృశ్యానికి నేవీ అధికారి వినయ్ నర్వాల్ సతీమణి హిమాన్షి నర్వాల్ మరో ఉదాహరణగా మిగిలారు. 6 రోజుల కిందట పెళ్లి చేసుకున్న ఆమె చేతికి తొడిగి ఉన్న గాజులు ఈ విషాదానికి సాక్ష్యంగా నిలిచాయి. ఉగ్రవాదులు జరిపిన మారణహోమంలో మొత్తం 26 మంది మరణించారు.**

పహల్గామ్ ఉగ్రదాడిలో తమ భర్తలను కోల్పోయిన మహిళలను, తండ్రులను కోల్పోయిన పిల్లలను చూసి యావత్ భారతదేశం దిగ్భ్రాంతికి గురైంది. దేశ ప్రజలందరూ ప్రతీకార వాంఛతో రగిలిపోయారు. పాకిస్థాన్‌కు సరైన గుణపాఠం చెప్పాల్సిందేనని కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు నినదించారు. ఈ దుర్ఘటన ప్రధానమంత్రి నరేంద్ర మోదీని తీవ్రంగా కలచివేసింది. 'ఈ దాడికి పాల్పడిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టం. వేటాడి పట్టుకొని మట్టిలో కలిపేస్తాం' అని ప్రధాని మోదీ ప్రకటన చేశారు. ఈ క్రమంలో భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ పేరే 'సిందూర్.'

ఉగ్రదాడిలో భర్తలను కోల్పోయిన మహిళలకు న్యాయం చేయాలనే ఉద్దేశంతోనే భారత ప్రభుత్వం 'ఆపరేషన్ సిందూర్' అని పేరు పెట్టింది. మే 6 - 7 మధ్య అర్ధరాత్రి భారత వాయుసేనకు చెందిన ఫైటర్‌జెట్లు పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలను నేలమట్టం చేశాయి. మే 7న ఉదయం కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ ఈ దాడులకు నాయకత్వం వహించారు.

ఆపరేషన్ సిందూర్ అని పేరు పెట్టడం ద్వారానే భారత్ తన ఉద్దేశమేంటో ప్రపంచానికి చాటి చెప్పింది. భారత్ జరిపిన దాడుల్లో 100 మంది వరకు ఉగ్రవాదులు హతమయ్యారు. వీరిలో నిషేధిత లష్కరే తాయిబా (ఎల్‌ఈటీ), జైషే మహ్మద్ (జేఈఎం)కు చెందినకరుడుగట్టిన ఉగ్రవాదులు కూడా ఉన్నారు.

భారత సేనలు తమ భూభాగంలో దాడులు చేయడాన్ని పాకిస్థాన్ అవమానకరంగా భావించింది. ఉగ్రవాదాన్ని ఎగదోస్తున్న పాక్ భారత్‌ను దొంగదెబ్బ తీయడానికి సరిహద్దు వెంట విచక్షణా రహితంగా కాల్పులకు తెగబడింది. పాకిస్థాన్ సైన్యం జరిపిన కాల్పుల్లో జమ్మూ కాశ్మీర్‌లోని పూంచ్ సెక్టార్‌లో పలువురు సామాన్యులు మరణించారు. ఏప్రిల్ 7న రాత్రి పాకిస్థాన్ సైన్యం భారత్‌లోని జమ్మూ, ఉదంపూర్, అఖ్నూర్, పూంఛ్, జైసల్మేర్, పోఖ్రాన్, పఠాన్‌కోట్, జలంధర్ ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని డ్రోన్లను, మిస్సైళ్లను ప్రయోగించింది. ఇండియన్ ఆర్మీ ఈ డ్రోన్లను, మిసైళ్లను గగనతలంలోనే అడ్డుకొని న్యూట్రలైజ్ చేసింది. ఎస్-400 సుదర్శన్ చక్ర ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ మిస్సైళ్లను సమర్థంగా అడ్డుకుంది.

ఇస్లామాబాద్, రావల్పిండి, కరాచీతో పాటు దక్షిణ పంజాబ్, లాహోర్, సియాల్‌కోట్‌కు సమీపంలోని ఎనిమిది ఎయిర్ బేస్‌లే లక్ష్యంగా భారత సైన్యం మెరుపు దాడులకు దిగింది. డ్రోన్, శతఘ్నులతో చేపట్టిన దాడులకు ప్రతిచర్యగా ఈ దాడులు చేపట్టారు. దీంతో పాకిస్థాన్ తీవ్రంగా నష్టపోయింది.

**పహల్గాంలో యాత్రికుల మతం తెలుసుకొని మరీ పురుషులను మాత్రమే చంపి మహిళల పసుపు కుంకుమలను ఉగ్రవాదులు చెరిపేయడంతో దేశ ప్రజలందరూ ప్రతీకార వాంఛతో రగిలిపోయారు. పాకిస్థాన్‌కు సరైన గుణపాఠం చెప్పాల్సిందేనని కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు నినదించారు. పాక్‌పై ప్రారంభించిన ప్రతి దాడులకు 'ఆపరేషన్ సిందూర్' అని వ్యూహాత్మకంగా నామకరణం చేశారు. ఏ మహిళల నుదుటిపై సిందూరం తుడిచివేయబడిందో అదే సిందూరం పేరిట ఆపరేషన్ చేపట్టారు. ఈ ఆపరేషన్‌కు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియాకు తెలియజేసే బాధ్యతను ఇద్దరు మహిళా సైనికాధికారులకు అప్పగించారు.**






**కాల్పుల విరమణ**

ఎక్కువ రోజులు యుద్ధం చేసే స్థితిలో లేని పాకిస్థాన్ అమెరికా ద్వారా రాయబారాలు నడిపి కాల్పుల విరమణకు భారత్‌ను ఒప్పించింది. దీంతో భారత్, పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలతో కొనసాగుతున్న యుద్ధ వాతావరణం కొంత తేలికపడింది. కాల్పుల విరమణకు పాకిస్థాన్ ప్రతిపాదించగా అందుకు భారత్ అంగీకరించింది. రెండు దేశాల మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం మే 10 సాయంత్రం 5 గంటల నుంచి అమల్లోకి వచ్చిందని భారత విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ తెలిపారు.

**యుద్ధ పరిణామాలు...**

మత ప్రాతిపదికన మారణహోమం సృష్టించడం ద్వారా మన దేశంలో హిందువులు సంఘటితమయ్యారు. భారత దేశ సైనిక శక్తి మరోసారి నిరూపితమైంది. ఏకకాలంలో 80 టార్గెట్లను కూల్చేయగల సుదర్శన చక్ర ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ తన సమర్థత చాటుకుంది. ప్రధాని మోదీ అత్యంత శక్తిమంతుడిగా అవతరించారు.

**మరింత బలంగా.....**

1971తో పోల్చితే మన దేశం ఆర్థికంగా ఎన్నో రెట్లు బలపడింది. మన సైనిక శక్తి పాటవాలు కూడా అనేక రెట్లు పెరిగాయి. అందుకే డ్రోన్లు, క్షిపణులతో పాకిస్థాన్ దాడులు చేసినప్పటికీ మనవైపు చెప్పుకోదగిన నష్టం ఏమీ జరగలేదు.

**ఎవరి ప్రయోజనాలు వారివే....**

అంతర్జాతీయ సమీకరణాలను పరిశీలిస్తే ఎవరి ప్రయోజనాలు వారికి ఉన్నాయి. అమెరిక , చైనాలు వ్యూహాత్మకంగా పాకిస్థాన్‌కు సహాయం చేస్తున్నాయి. నేడు ప్రపంచ దేశాలపై పెత్తనం చేయాలని చైనా తలపోస్తోంది. అమెరికా స్థానంలో పెద్దన్న పాత్రను పోషించాలని చైనా భావించడం వల్ల అమెరికాకూ చైనాకూ పొసగడం లేదు. మరో వైపు భారతదేశం కూడా బలమైన ఆర్థిక శక్తిగా ఎదుగుతోంది. దీంతో భారత్ నుంచి ముప్పు తప్పదని భావించిన చైనా మనతో శత్రుత్వం పెంచుకుంటోంది. వ్యూహాత్మకంగా పాకిస్థాన్‌ను చేరదీస్తోంది. వివిధ రూపాల్లో సహాయం చేస్తోంది.

భవిష్యత్తులో చైనాతో తలపడాల్సి వస్తే భౌగోళికంగా పాక్ భూభాగం అమెరికాకు కావాలి. ఈ కారణంగా అమెరికా దొడ్డి దారిన పాకిస్థాన్‌కు సహాయం చేస్తోంది. ఈ నేపథ్యంలో సైనికపరంగా రష్యా మాత్రమే మనకు అంతో ఇంతో అండగా నిలవొచ్చు. పశ్చిమ దేశాలతో ఉన్న వైరం కారణంగా రష్యా కూడా చైనాకు పూర్తి వ్యతిరేకంగా వ్యవహరించే పరిస్థితి లేదు. ఈ కారణంగానే ఉగ్రవాదాన్ని పెంచిపోషిస్తున్న పాకిస్థాన్‌కు ఆర్థిక సహాయం చేయవద్దని అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థకు భారత్ విజ్ఞప్తి చేసినా వంద కోట్ల డాలర్ల సహాయం అందించడానికి అంగీకారం తెలిపింది. అంతర్జాతీయంగా ఎవరి ప్రయోజనాలు వారికి ఉంటాయి. కాబట్టి భారత్ ఆచితూచి అడుగేయాలి.

రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధం కారణంగా ఉభయ దేశాలూ నష్టపోయాయి. ఈ యుద్ధం వల్ల బలవంతుడు, బలహీనుడు కూడా నష్టపోతారు. మన దేశంతో యుద్ధం చేసి నెగ్గలేని పాకిస్థాన్ ఉగ్ర మూకలను పెంచి పోషించి మనపైకి ఉసిగొల్పుతోంది. తృతీయ ఆర్థిక శక్తిగా ఎదగాలనుకుంటున్న భారత్‌కు ఈ యుద్ధం ప్రతిబంధకమే అవుతుంది. అలా అని చేతులు ముడుచుకొని కూర్చోలేని స్థితి. కశ్మీర్‌లో పర్యాటకులను వారి భార్యల కళ్లెదుటే కాల్చి చంపిన ఉగ్రవాదులకు ఆశ్రయం ఇవ్వడం ద్వారా మన దేశాన్ని పాకిస్థానే యుద్ధ రంగంలోకి లాగింది. కులమతాలతో సంబంధం లేకుండా దేశ ప్రజల భావోద్వేగాలు పతాక స్థాయికి చేరుకున్నాయి. పాముకు పాలు పోసి పెంచితే అది ఏదో ఒకరోజు కాటేస్తుంది. పాకిస్థాన్‌కు కూడా ఈ పరిస్థితి ఎదురవుతోంది. పాక్‌లో తిష్ట వేసిన ఉగ్రవాదులు మరింత శక్తిమంతులుగా మారారు. పాకిస్థాన్‌లో దాదాపు 40 శాతం భూ భాగమైన బలూచిస్థాన్ స్వతంత్ర దేశంగా ఏర్పడాలని కోరుకుంటోంది.

పాకిస్థాన్ గూఢచార సంస్థ ఇంటర్ సర్వీస్ ఇంటెలిజెన్స్ (ఐఎస్ఐ) ద్వారా ఉగ్రవాదులకు శిక్షణ ఇస్తున్నారు. ఫలితంగా పాక్ మిలటరీకి, ఉగ్రవాద సంస్థలకు మధ్య విడదీయరాని బంధం ఏర్పడింది. పాకిస్థాన్‌లో ప్రజా ప్రభుత్వం కంటే మిలటరీనే శక్తిమంతమైనది. సైన్యాన్ని ధిక్కరించి పాక్ ప్రధాన మంత్రులు పదవిలో కొనసాగలేరు. ఆ దేశం ఆర్థికంగా దివాలా అంచున ఉంది. బయటి నుంచి ఆర్థిక సాయం అందని పక్షంలో పాక్ కుప్ప కూలిపోతుంది. అయినా, ఉగ్రవాదులను అదుపులో ఉంచలేని స్థితి. ఇటీవల కాలంలో కాశ్మీర్‌లో పర్యాటకుల వల్ల స్థానిక ముస్లింలు లక్షల మందికి ఉపాధి లభిస్తోంది. పహల్గాం సంఘటనతో ఉపాధి కోల్పోయిన వారిలో ముస్లింలే అధికంగా ఉన్నారు. దీంతో స్థానికులు ఉగ్రవాదుల పట్ల వ్యతిరేకతతో ఉన్నారు.

మన దేశంతో యుద్ధం చేసి నెగ్గలేని పాకిస్థాన్ ఉగ్ర మూకలను పెంచి పోషించి మనపైకి ఉసిగొల్పు తోందనే విషయం ప్రపంచదేశాలకు తెలియ చేయటంతో పాటు బయట ఒత్తిళ్లకు తలొగ్గక మన దేశ సార్వభౌమత్వాన్ని పరిరక్షించుకోవాలి.







"పొరుగుదేశం నుంచి వచ్చి మన ఇంట్లో మనల్ని కొట్టి వెళితే చర్చలు అంటూ ప్రేమలేఖలు రాయడమేమిటి? మన మంత్రి అమెరికా వెళ్లి మా మీద దాడి జరిగిందని అక్కడ ఏడవడమేమిటి? ఎవరికి ఎలా సమాధానం చెప్పాలో అలాగే చెప్పాలి!"... గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రస్తుత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఒక టీవీ షోలో చేసిన వ్యాఖ్యలు ఇవి! "అంతర్జాతీయ ఒత్తిళ్లను కూడా దృష్టిలో పెట్టుకోవాలిగా!" అని టీవీ వ్యాఖ్యాత అన్నప్పుడు "వంద కోట్లకు పైగా జనాభా ఉన్న మన దేశంపై ఒత్తిళ్లు ఏమిటి?" అని కూడా మోదీ బదులిచ్చారు. ఇప్పుడు దేశ ప్రధానిగా నరేంద్ర మోదీ దేశ భద్రతను తన చేతుల్లోకి తీసుకున్నారు. పహల్గాంలో ఉగ్రమూకలు కర్కశంగా దాడి చేసి 26 మందిని హతమార్చిన తర్వాత ఆగ్రహించిన ప్రధాని మోదీ పాకిస్థాన్‌పై దాడికి త్రివిధ దళాలను సిద్ధం చేసి ప్రతి దాడులు చేశారు. ఏ మహిళల నుదుటిపై సిందూరం తుడిచి వేయబడిందో అదే సిందూరం పేరిట ఆపరేషన్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియాకు తెలియజేసే బాధ్యతను ఇద్దరు మహిళా సైనికాధికారులకు అప్పగించారు.

# డియస్సీ గ్రూప్-1, గ్రప్-2 జె.ఎల్., 

# జాగ్రఫీ



### ప్రాజెక్టు చితా (చిరుత)

- 2022 సెప్టెంబరులో ఏర్పాటు అయింది.
- ఇతర ఖండాలు మరియు దేశాల నుండి చితాలను దిగుమతి చేసుకోవటం ఈ ప్రాజెక్టు యొక్క ముఖ్య ఉద్దేశ్యం.
- 2022 నమీబియా దేశం నుండి 8 చితాలను దిగుమతి చేసుకున్నది భారతదేశం. అందులో 5 ఆడవి, 3 మగవి.
- 2023 సం.లో దక్షిణాఫ్రికా నుండి 12 చీతాలను దిగుమతి చేసుకున్నది భారతదేశం.
- మధ్యప్రదేశ్‌లోని కునో నుండి గాంధీసాగర్‌కు 2



చీతాలను తీసుకొచ్చార (పావక్, ప్రభాస్)
- కునో పార్కులోని 'నిర్వా' అనే చీతాకి 5 చీతా పిల్లలు పుట్టినాయి.
- భారతదేశంలో ప్రస్తుతం చిరుత పులుల సంఖ్య 29
- 2025 సం. మే నెలలో దక్షిణాఫ్రికాలోని (బోట్స్వానా) దేశం నుండి 8 చిరుతలను తీసుకురావాలని భారతదేశం ఒప్పందం చేసుకున్నది.
- అలాగే కెన్యా దేశం నుండి చిరుతలను తీసుకురావాలని భారతదేశం ఒప్పందం చేసుకున్నది.
- భూమిపైన వేగవంతమైన జంతువు ఇది.

### భారతదేశము - జనాభా - జనగణన

(భారతదేశము, జనాభా అనే అంశం నుంచీ సివిల్స్, గ్రూప్-1, గ్రూప్-2, జె.ఎల్., డి.ఎల్., మొ॥ పరీక్షలలో వచ్చిన గత ప్రశ్నలు)

**1)2022 సంవత్సరంలో భారతదేశంలో మహిళా జనాభా ఎంత?**
1) 58 కోట్ల 64 లక్షలు
2) 62 కోట్ల 37 లక్షలు 3) 64 కోట్ల 25 లక్షలు
4) 37 కోట్ల 27లక్షలు

**2) 2011లో భారతదేశంలో జనాభా పరంగా 10వ పెద్ద రాష్ట్రం ఏది?**
1) పశ్చిమ బెంగాల్ 2) బీహార్
3) ఆంధ్రప్రదేశ్ 4) మహారాష్ట్ర

**3) 2011లో క్రింది భారతదేశ రాష్ట్రాలలో అత్యల్ప జనాభా గల రాష్ట్రం ఏది?**
1) మిజోరాం 2) జార్ఖండ్
3) గోవా 4) సిక్కిం

**4) క్రింది వానిలో ముస్లిం జనాభా అత్యధికంగా ఉన్న దేశం ఏది?**
1) ఇండోనేషియా 2) ఇండియా
3) పాకిస్థాన్ 4) సౌది అరేబియా

**5) 2011లో భారతదేశ జనాభా దాదాపుగా ఎంత?**
1) 121 కోట్లు 2) 124 కోట్లు
3) 98 కోట్లు 4) 110 కోట్లు

**6) 2011లో భారతదేశ జనాభా సాంద్రత ఎంత?**
1) 324 2) 362
3) 375 4) 382

**7) 2011 భారత జనాభా లెక్కల ప్రకారము ఇండియాలో పట్టణ జనాభా ఎంత శాతం?**
1) 34.36% 2) 31.16%
3) 32.36% 4) 33.36%

**8) జనాభా పరంగా అత్యంత చిన్న దేశం?**
1) వాటికన్ సిటి 2) నౌరు
3) తువాలు 4) మొనాకో

**9) 2011 జనగణన ప్రకారము ఇండియాలో స్త్రీ మరియు పురుషుల నిష్పత్తి ఎంత?**
1) 980 : 1000 2) 920 : 1000
3) 930 : 1000 4) 940 : 1000

**10)2011 భారత జనగణన ప్రకారము ఇండియాలో అత్యధిక అక్షరాస్యత గల రాష్ట్రం?**
1) మిజోరాం 2) త్రిపుర
3) గోవా 4) కేరళ

**11)2011 భారత జనగణన ప్రకారము ఇండియాలో అత్యధిక జనాభా గల పట్టణం?**
1) న్యూ ఢిల్లీ 2) ముంబై
3) కోల్‌కత్తా 4) బెంగుళూర్

**12)2011 ఇండియా జనగణన ఎన్ని గ్రామాల్లో జరిగింది?**
1)6,40,867 2) 6,30,867
3) 6,20,867 4) 6,42,867

**13)2011 జనగణన ప్రకారము ఇండియాలో ప్రతి 1000 మంది పురుషులకు స్త్రీలు?**
1) 940 2) 950
3) 960 4) 992

**14)2011 భారత జనగణన ప్రకారము ఇండియాలో మొత్తం జనాభా ఎంత?**
1)1,210,193,422 2) 1,310,193,422
3) 1,410,193,422 4) 1,110,193,422

**15)2011 భారత జనగణన ప్రకారము ఇండియా మొత్తం జనాభాలో గ్రామ జనాభా ఎంత శాతం?**
1) 66.84 2) 67.84
3) 68.84 4) 69.84

**16)2011 జనగణన ప్రకారము ఇండియా రాష్ట్రాలలో అత్యధిక పట్టణ జనాభా ఉన్న రాష్ట్రం ఏది?**
**1) ఉత్తర ప్రదేశ్ 2) మధ్య ప్రదేశ్**
**3) మహారాష్ట్ర 4) హర్యానా**

**17)2011 భారత జనగణన ప్రకారము ఇండియా మొత్తం జనాభాలో 0-6సం॥ పిల్లలు సముదాయం ఎంత శాతం?**
1) 13.12% 2) 14.12%
3) 15.12% 4) 16.12%

**18)2011 భారత జనగణన ప్రకారము 2001-2011 దశాబ్దంలో జనాభా పెరుగుదల శాతము ఎంత?**
1) 12.28% 2) 17.64%
3) 17.19% 4) 18.12%

**19)2011 భారత జనగణన ప్రకారము ఇండియాలో అత్యధిక జనాభా గల రాష్ట్రం?**
1) మధ్యప్రదేశ్ 2) ఉత్తరప్రదేశ్
3) పశ్చిమబెంగాల్ 4) నాగాలాండ్

**సమాధానాలు** 1.1 2.3 3.4 4.1
5.1 6.4 7.2
8.1 9.4 10.4
11.2 12.1 13.1
14.1 15.3 16.3
17.1 18.2 19.2



పాదం సుధాకర్
ఫ్యాకల్టీ

# క్విజ్ జనరల్ నాలెడ్జ్

**1. భారతదేశంలోని పురాతన మరియు అత్యంత ప్రజాదరణ పొందిన శాస్త్రీయ నృత్య రూపాలలో ఒకటి. ఇది దాని స్థిరమైన పై మొండెం, సంక్లిష్టమైన పాదముద్రలు, చేతి సంజ్ఞలు మరియు ముఖ కవళికలకు ప్రసిద్ధి చెందింది. ఈ నృత్య రూపం ఏమిటి?**
1) భరతనాట్యం (తమిళనాడు)
2) కథక్ (ఉత్తర భారతదేశం)
3) కథకళి (కేరళ)
4) ఒడిస్సీ (ఒడిస్సా)

**2. సైరస్ మిస్త్రీ తొలగింపు తర్వాత, టాటా సన్స్ ఛైర్మన్‌గా నియమితులైన వ్యక్తి ఎవరు? అతని నాయకత్వం ప్రారంభ దశలోనే ఉన్నప్పటికీ, అతను ఇప్పటివరకు ఆకట్టుకున్నాడు.**
1) రతన్ టాటా
2) సైరస్ మిస్త్రీ
3) నటరాజన్ చంద్రశేఖరన్
4) నోయెల్ టాటా

**3. శృంగార నైషధము రచయిత ఎవరు?**
1) శ్రీ హర్షుడు 2) శ్రీనాథుడు
3) పోతన 4) తిక్కన

**4. నైషధ చరితం రచయిత ఎవరు?**
1) శ్రీనాథుడు 2) పోతన
3) శ్రీ హర్షుడు 4) తిక్కన

**5. అమర్త్య కుమార్ సేన్ ఏ రంగానికి చేసిన కృషికి గాను నోబెల్ మెమోరియల్ బహుమతిని గెలుచుకున్నారు?**
1) భౌతిక శాస్త్రం 2) రసాయన శాస్త్రం
3) ఆర్థిక శాస్త్రం 4) సాహిత్యం

**6. ఖోరానా, రాబర్ట్ హెూలీ మరియు మార్షల్ నిరెన్‌బర్గ్‌లకు 1968లో ఫిజియాలజీ లేదా మెడిసిన్‌లో నోబెల్ బహుమతి ఎందుకు లభించింది?**
1) కాంతి సంశ్లేషణపై వారి పని కోసం
2) జన్యువుల నిర్మాణం మరియు ప్రోటీన్ల సంశ్లేషణపై వారి పరిశోధన కోసం
3) క్యాన్సర్ చికిత్సలో వారి కృషి కోసం
4) కొత్త యాంటీబయాటిక్స్ ఆవిష్కరణ కోసం

**7."సాధారణ జ్ఞానం అసాధారణ స్థాయిలో ఉండటమే ప్రపంచం జ్ఞానం అని పిలుస్తుంది"** ( common-sense in an uncommon degree is what the world calls wisdom )**అని ఎవరు చెప్పారు?**
1) బెంజమిన్ ఫ్రాంక్లిన్
2) ఆలివర్ గోల్డ్ స్మిత్
3) లిన్ యుటాంగ్
4) శామ్యూల్ టేలర్ కోల్‌రిడ్జ్

**8. చంద్రశేఖర వెంకట రామన్ (సి.వి.రామన్) గురించి కింది వాటిలో ఏది నిజం కాదు?**
1) ఆయన 1920లలో, సోషల్ మీడియాలో స్టాటస్ అప్‌డేట్ చేసినట్లుగా, తన ఆవిష్కరణ గురించి టెలిగ్రామ్ ద్వారా వార్తాపత్రికకు తెలియజేశారు.
2) సొంతంగా తయారుచేసిన పరికరాలతో పరిశోధనలు చేయడం ద్వారా రామన్ సైన్స్ ప్రపంచంలో తిరుగుబాటు సృష్టించారు.
3) ఆయన తన విజయానికి కారణం "కాఫీ" అని పేర్కొన్నారు.
4) ఆయన రేడియేషన్ పై పరిశోధనలు చేసారు.

**9. సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య గురించి కింది వాటిలో ఏది నిజం కాదు?**
1) ఆయన కృష్ణ రాజ సాగర డ్యామ్ రూపకల్పన చేసిన ప్రఖ్యాత ఇంజనీర్.
2) ఆయన పేరు చాలా పెద్దది, అందువల్ల, అది ఏది అయినా బిజినెస్ కార్డులో ఎక్కడా సరిపోదు.
3) ఆయన అంతరిక్ష పరిశోధనలో గణనీయమైన కృషి చేశారు.
4) ఆయన మస్తాచ్ కూడా, ఇంజనీరింగ్ డిగ్రీని తీసుకుని ఉండవచ్చని అనుకుంటున్నారు. (విశ్వేశ్వరయ్య గారి అసాధారణమైన ఇంజనీరింగ్ నైపుణ్యాలను చూసి, ఆయన మీసం కూడా ఇంజనీరింగ్ డిగ్రీ సంపాదించిందేమో అని ప్రజలు సరదాగా అనుకుంటున్నారని దీని అర్థం. )

**10. శివరామకృష్ణ పద్మావతి గురించి కింది వాటిలో ఏది సరైనది కాదు?**
1) ఆమె భారతదేశంలో మొదటి మహిళా కార్డియాలజిస్ట్
2) ఆమె ఢిల్లీలోని నేషనల్ హార్ట్ ఇన్స్టిట్యూట్ యొక్క డైరెక్టర్ మరియు ఆల్ ఇండియా హార్ట్ ఫౌండేషన్ యొక్క వ్యవస్థాపక అధ్యక్షురాలు.
3) ఆమె 1942లో జపాన్ మయన్మార్‌ను ఆక్రమించినపుడు తన కుటుంబంతో కలిసి కోయంబత్తూరుకు తరలిపోయారు.
4) ఆమె ఎక్కువ కాలం జీవించలేదు.

**11. "స్మైలింగ్ బుద్ధ", "ఆపరేషన్ శక్తి" అనే రెండు ముఖ్యమైన అణు పరీక్షలలో కీలక పాత్ర పోషించిన ప్రముఖ భారతీయ శాస్త్రవేత్త ఎవరు?**
1) హెూమీ జహంగీర్ భాభా
2) ఏపీజే అబ్దుల్ కలాం
3) రాజగోపాల చిదంబరం
4) విక్రమ్ సారాభాయ్

**12. "అమెరికా ఉపాధ్యక్షుడు జె.డి. వాన్స్ భార్య చిలుకూరి ఉష పూర్వీకుల గ్రామం ఆంధ్రప్రదేశ్ లోని ఏ జిల్లాలో ఉంది?"**
1. గుంటూరు 2. కృష్ణా
3. తూర్పు గోదావరి
4. పశ్చిమ గోదావరి

**సమాధానాలు**
1. (1) భరతనాట్యం (తమిళనాడు)
2. (3) నటరాజన్ చంద్రశేఖరన్
3. (2) శ్రీనాథుడు
4. (3) శ్రీ హర్షుడు
5. (3) ఆర్థిక శాస్త్రం
6. (2) జన్యువుల నిర్మాణం మరియు ప్రోటీన్ల సంశ్లేషణపై వారి పరిశోధన కోసం
7. (4) శామ్యూల్ టేలర్ కోల్‌రిడ్జ్
8. (4) ఆయన రేడియేషన్ పై పరిశోధనలు చేసారు
9. (3) ఆయన అంతరిక్ష పరిశోధనలో గణనీయమైన కృషి చేశారు.
10. (4) ఆమె ఎక్కువ కాలం జీవించలేదు. (ఎందుకంటే, 2020 ఆగస్టు 29న, కోవిడ్-19 కారణంగా ఆమె మరణించారు. ఆమె 103 సంవత్సరాల వయస్సులో మరణించారు.)
11. (3) రాజగోపాల చిదంబరం
12. (2). కృష్ణా



మండా వెంకట అప్పారావు
హైదరాబాద్

# DSC/TET తెలుగు సాహిత్యం అలంకారాలు

(గతవారం తరువాయి)

**అలంకారాలు:**

**ఉపమా వాచకాలు**

- ఆకాశంలో సంచరించే హంసల చలనవిన్యాసం మహాకవుల భావాకాశంలో సంచరించే సరస్వతీ పాదలాస్యంలా ఉంది. (ఉపమాలంకారం)
- బాణం తగిలి తెల్లనిహంస భూమిపై పడడం శాపం తగిలి చల్లని చంద్రుడు సముద్రంలో పడడంలా ఉంది. (ఉపమాలంకారం)
- బాణం దెబ్బకు హంస గాయపడడం రాహువు కోరల్లో చంద్రుడు చిక్కడంలా ఉంది. (ఉపమాలంకారం)

**అతిశయోక్తి అలంకారం:**

లక్షణము: ఉన్న స్థితిని ఎక్కువచేసి వర్ణించి చెబితే అది అతిశయోక్తి అలంకారం. ఒక వస్తువును గురించి గానీ, ఒక విషయమును గురించి గానీ గోరంతను కొండంతగా చేసి చెప్పుట అతిశయోక్తి అలంకారం.

లక్ష్యములు:

1. ఆ నగరంలోని భవనాలు చంద్రమండలాన్ని తాకుతున్నాయి.
2. బావిలోనికి తొంగి చూస్తే పాతాళం కనిపిస్తుంది.
3. జాతరలోని డప్పు చప్పుళ్ళు ఆకాశాన్ని తాకాయి.

**ఉత్ప్రేక్షాలంకారం:**

లక్షణము: ఉపమాన ధర్మం సామ్యం చేత ఉపమేయాన్ని ఉపమానంగా ఊహించినట్లయితే అది ఉత్ప్రేక్షాలంకారం.

లక్ష్యములు:

1. ఈ వెన్నెల పాలవెల్లియో అన్నట్లున్నది.

**రూపకాలంకారం:**

లక్షణము: ఉపమేయ ఉపమానములకు భేదం లేదని చెప్పడాన్ని రూపకాలంకారం అంటారు.

లక్ష్యములు:

1. మా అమ్మచేతి వంట అమృతం.
2. ఈ మహారాజు సాక్షాత్తు ఈశ్వరుడే.
3. నా కడుపులో అవమానాల చురకత్తులు గుచ్చుకుంటాయి.

**స్వభావోక్తి అలంకారం:**

లక్షణము: జాతి గుణ క్రియలను ఉన్నవి ఉన్నట్లు మనోహరంగా వర్ణించి చెబితే దాన్ని స్వభావోక్తి అంలంకారం అంటారు.

లక్ష్యము: జింకలు బిత్తర చూపులు చూస్తూ చెవులు నిగిడ్చి చెంగు చెంగున గెంతుతున్నాయి.

సమన్వయము: పై వాక్యంలో జింకల స్వభావసిద్ధమైన స్థితిని ఉన్నది ఉన్నట్లుగా వర్ణించి చెప్పడం జరిగింది.

- చల్లని గాలికి పూలతోటలోని మొక్కలు తల లూపుతున్నాయి.
- ప్రకృతి రమణీయతకు పరవశించి నెమళ్ళు పురివిప్పి నాట్యం చేస్తున్నాయి.
- మంచుకొండల్లో ముంచే మంచును తట్టుకుంటూ సైనికులు పహారా కాస్తున్నారు.
- కొండపైనుండి జాలువారుతున్న సెలయేటిలో మీనములు మేను మరచి గెంతుతున్నాయి.

**దృష్టాంత అలంకారం:**

లక్షణము: రెండు వాక్యాలను బింబ ప్రతిబింబ భావంతో చెప్పుటను దృష్టాంతాలంకారం అంటారు. (భాస్కర శతకంలోని పద్యాలు అన్నీ దృష్టాంత అలంకారములే.

లక్ష్యము: ఓ రాజా! నీవే కీర్తిమంతుడవు. రాజే కాంతిమంతుడు

సమన్వయం: కాంతి విషయంలో చంద్రుడు ఎంత కాంతి మంతుడో ప్రజారంజక పాలనలో రాజు అంత కీర్తిమంతుడు. అని పరస్పరం రెండు ధర్మాల మధ్య భిన్నత్వం ఉన్నా సాదృశ్యం వల్ల రెండింటికీ సమాన ధర్మాన్ని ఆపాదించడం జరిగింది.

**శ్లేషాలంకారం:**

లక్షణం: నానార్థాలతో కూడిన అలంకారం శ్లేషాలంకారం. (నానార్థాలు అనగా ఒక పదానికి వేరు వేరు అర్థాలు ఉండటం)

లక్ష్యం: రాజు కువలయానందకరుడు.

సమన్వయము: రాజు పదానికి నానార్థాలు చంద్రుడు మరియు ప్రభువుబీ కువలయము అన్న పదానికి నానార్థాలు కలువపువ్వు మరియు భూమి. రాజు భూమిని పాలించి ప్రజలను ఆనందపరుస్తాడు. చంద్రుడు కలువలను వికసింపజేసి వాటిని ఆనందపరుస్తాడు.

**అర్థాంతరన్యాసాలంకారం:**

లక్షణం: సామాన్యాన్ని విశేషం చేతగానీ, విశేషంను సామాన్యం చేత గానీ సమర్థించి చెబితే దాన్ని అర్థాంతరన్యాసాలంకారం అంటారు. (సామాన్యం అనగా సహజంగా లోకంలో ప్రసిద్ధి గాంచిందిబీ విశేషం అనగా ప్రత్యేకమైన సంఘటన)

లక్ష్యం: హనుమంతుడు సముద్రమును లంఘించెను.

**అలంకారములు** Part 2

1. వృత్త్యనుప్రాసము
2. ఛేకానుప్రాసము
3. లాటానుప్రాసము
4. అంత్యానుప్రాసము
5. యమకము
6. ముక్తపదగ్రస్తము

మహాత్ములకు సాధ్యంకానిది లేదు కదా!

సమన్వయం: హనుమంతుడు సముద్రమును లంఘించడం విశేషం. మహాత్ములకు సాధ్యం కానిది ఉండదు అనేది సామాన్యం.

**భ్రాంతిమాలంకారం:**

లక్షణం: ఒక వస్తువును చూసి మరొకవస్తువని పొరబడుట భ్రాంతిమాలంకారం.

లక్ష్యం: ఈ మదించిన గండు తుమ్మెద నీ వదనమును పద్మమని తలంచుచున్నది.

**దీపకాలంకారం:**

లక్షణం: ప్రకృతాప్రకృతములకు ధర్మైక్యం చెప్పడం దీపకాలంకారం.

లక్ష్యం: మదంచేత ఏనుగు ప్రతాపం చేత రాజు ప్రకాశిస్తారు.

**ఉల్లేఖ అలంకారం:**

లక్షణం: ఒకే అంశాన్ని అనేకులకు అనేక రకాలుగా చెప్పడాన్ని ఉల్లేఖ అలంకారం అంటారు.

లక్ష్యం: శ్రీరాముడు పెంపకంలో తల్లి, పోషించడంలో తండ్రి, వ్యాధుల్లో వైద్యుడు, ఆపదలో రక్షకుడు.

**అనన్వయాలంకారం:**

లక్షణం: ఒకే వస్తువుకు ఉపమానత్వ, ఉపమేయత్వం కూడా చెప్పబడితే అది అనన్వయాలంకారం.

లక్ష్యం: చంద్రుడు చంద్రునివలే కాంతివంతుడు (ఒక వస్తువు నిరుపమానము అని చెప్పడానికి ఈ అలంకారాన్ని ఉపయోగిస్తారు.)

**ప్రతిపాలంకారం:**

లక్షణం: ఉపమానానికి ఉపమేయత్వం కల్పించడం ప్రతిపాలంకారం. ఉపమానాన్ని తలక్రిందులు చేస్తే అది ప్రతీపాలంకారం.

లక్ష్యం: నీ కనులకు సమం కమలం. నీ ముఖానికి సాటి చంద్రుడు.

**అలంకారాలు -ఉదాహరణలు:**

- అన్ని ధనములలోకెల్లా విద్యాధనము ప్రధానమైనది (రూపకాలంకారం)
- వారు విజేతలపై కుసుమాక్షతలు చల్లిరి (రూపకాలంకారం)
- సంసారసాగరం ఈదడం గొప్పవారికీ కష్టసాధ్యం (రూపకాలంకారం)
- ఆ వస్తోన్న ఏనుగు నడిచే కొండయా అన్నట్లున్నది (ఉత్ప్రేక్షాలంకారం)
- ఆమె కేశాలు నల్లని త్రాచా అన్నట్లున్నాయి (ఉత్ప్రేక్షాలంకారం)
- మనసు భద్రమయ్యే మన సుభద్రకు (యమకాలంకారం)
- మేము మాధవుని సేవించేదము. (శ్లేషాలంకారం) (మాధవుడు = విష్ణుమూర్తి, ఉమా మాధవుడు = శివుడు)
- అమృతత్వం చేత చంద్రుడు, సౌందర్యం చేత రాణి విరాజిల్లుచుండెను. (దీపకాలం కారం)



సుమన్ శేపాన, (ఎం.ఏ, బి.ఎడ్),
విషయ నిపుణులు
శ్రీకాకుళం జిల్లా.

# SSC, RRB, PSC Police, Bank Exams — REASONING CODING-DECODING

(గతవారం తరువాయి)

**కోడింగ్ - డీకోడింగ్**

ప్రశ్న 5) : 67825 నెంబర్స్‌కి లెటర్ డి–కోడింగ్ రాయండి?

ఎ. BESGJ బి. BSEJG
సి. BESJG డి. BSEGJ

జవాబు : As per given Note

4--A; 3--W; 9--P; 1--R; 6--B; 7--E; 8--S; 5--G; 2--J; 0--M.

అయితే

Now, 4391678520 can be coded as AWPRBESGJM. దీని ద్వారా

6--B; 7--E; 8--S; 2--J; 5--G.

Now, 67825 can be decoded as BESJG.

ప్రశ్న 6) : 55218 నెంబర్ కి లెటర్ డి–కోడింగ్ రాయండి.

ఎ. GJGRS బి. GGJSR
సి. GGRJS డి. GGJRS

జవాబు : ఇచ్చిన నోట్ ద్వారా

4--A; 3--W; 9--P; 1--R; 6--B; 7--E; 8--S; 5--G; 2--J; 0--M. అయితే

5--G; 5--G; 2--J; 1--R; 8--S అవుతుంది.

Now, 55218 can be decoded as GGJRS.

ప్రశ్న 7) : 91352 నెంబర్ కి లెటర్ డి–కోడింగ్ రాయండి?

ఎ. PRWGJ బి. PRGWJ
సి. RPGWJ డి. RGPWJ

జవాబు : ఇచ్చిన నోట్

4--A; 3--W; 9--P; 1--R; 6--B; 7--E; 8--S; 5--G; 2--J; 0--M.

అయితే ఇపుడు

9--P; 1--R; 3--W; 5--G; 2--J.

Now, 91352 can be decoded as PRWGJ.

ప్రశ్న 8) : 720435 నెంబర్‌కి లెటర్ డి–కోడింగ్ రాయండి.

ఎ. EJMAGW బి. MAGJRW
సి. EJMAWG డి. MGARJW

జవాబు :

4--A; 3--W; 9--P; 1--R; 6--B; 7--E; 8--S; 5--G; 2--J; 0--M.

పైన ఇచ్చిన కోడింగ్ నోట్ ద్వారా 720435కి డి–కోడింగ్ రాస్తే

7--E; 2--J; 0--M; 4--A; 3--W; 5--G.

Now, 720435 can be decoded as EJMAWG.

ప్రశ్న : 9) 6650 నెంబర్‌కి లెటర్ డి–కోడింగ్ రాయండి?

ఎ. BBMG బి. BBGM
సి. BGMB డి. BMGB

జవాబు : 2--J; 0--M; 8--S;5--G;6--B;7--E;9--P;1--R;4--A;3--W అయితే

పైన ఇచ్చిన కోడింగ్ నోట్ ద్వారా 6650కి డి–కోడింగ్ రాస్తే

6--B; 6--B; 5--G; 0--M.

Now, 6650 can be decoded as BBGM.

ప్రశ్న 10) : 3215 నెంబర్‌కి లెటర్ డి–కోడింగ్ రాయండి?

ఎ. WJRG బి. WJGR
సి. JWRG డి. JWGR

జవాబు :

0--M; 8--S; 2--J; 5--G; 6--B; 7--E; 4--A; 3--W; 9--P; 1--R అయితే

పైన ఇచ్చిన కోడింగ్ నోట్ ద్వారా 3215 డి–కోడింగ్ రాస్తే

3--W; 2--J; 1--R; 5--G.

Now, 3215 can be decoded as WJRG.

ప్రశ్న 11) : 67852 నెంబర్‌కి లెటర్ డి–కోడింగ్ రాయండి.

ఎ. BSEJG బి. BESJG
సి. BSEGJ డి. BESGJ

జవాబు : 0--M; 8--S; 2--J; 5--G; 6--B; 7--E; 4--A; 3--W; 9--P; 1--R అయితే

ఇచ్చిన ఈ నోట్ ద్వారా 67852కి డి–కోడింగ్ రాయగా

6--B; 7--E; 8--S; 5--G; 2--J.

Now, 67852 can be decoded as BESGJ.

ప్రశ్న 12) : 439216 నెంబర్‌కి లెటర్ డి–కోడింగ్ రాయండి?

ఎ. PQRWAB బి. AQRWPB
సి. APWQRB డి. AWPJRB

జవాబు : 0--M; 8--S; 2--J; 5--G; 6--B; 7--E; 4--A; 3--W; 9--P; 1--R అయితే ఇచ్చిన నోట్ ద్వారా 439216కి డి–కోడింగ్ రాయగా

4--A; 3--W, 9--P; 2--J; 1--R; 6--B.

Now 439216 can be decoded as AWPJRB.

Dr. M.Reddi Ramu,
Professor, Viswam
Engineering College
(Autonomous),
Madanapalli



# వీక్లీ రౌండప్

## అంతర్జాతీయం

**మే 5 - మే 11**

- ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా 'ఆపరేషన్ సిందూర్' పేరిట పాక్, పీవోకేలోని 9 ఉగ్ర శిబిరాలను భారత్ ధ్వంసం చేసింది.
- బేషరతుగా కాల్పుల విరమణకు అంగీకరించినట్టైతేనే రష్యాతో నేరుగా చర్చలు జరిపేందుకు సిద్ధమని ఉక్రైన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ పేర్కొన్నారు.
- షేక్ హసీనా అవామీ లీగ్ ను యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక బంగ్లాదేశ్ ప్రభుత్వం నిషేధించింది. ఇప్పటికే హసీనా భారత్ లో తలదాచుకుంటున్నారు
- భారత్, పాకిస్థాన్ తక్షణమే కాల్పుల విరమణ అమలుకు అంగీకరించాయని, అమెరికా చేసిన మధ్యవర్తిత్వం వల్లే ఇది సాధ్యమైందని ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు.
- జీ7 దేశాలు పహల్గామ్ ఉగ్రదాడిని ఖండించాయి.
- ప్రస్తుత సంక్షోభం నుంచి బయటపడడానికి దౌత్య మార్గాలను అన్వేషించాలని తన సోదరుడు, పాక్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్‌కు మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ సూచించారు.
- నూతన పోప్‌గా 69 ఏళ్ల రాబర్ట్ ప్రివోస్ట్ (పోప్ లియో–14) ఎన్నికయ్యారు. చరిత్రలో తొలిసారిగా ఓ అమెరికన్ పోప్‌గా ఎన్నికయ్యారు.
- ఇజ్రాయెల్ క్యాబినెట్ గాజాను పూర్తిగా ఆక్రమించేందుకు కొత్త ఆపరేషన్‌ను ఆమోదించింది.
- సింగపూర్‌లో జరిగిన ఎన్నికల్లో ప్రధాని లారెన్స్ వాంగ్ నేతృత్వంలోని పీపుల్స్ యాక్షన్ పార్టీ (పీఏపీ) ఘన విజయం సాధించింది. ఈ పార్టీ 97 స్థానాల్లో 87 స్థానాలు గెలుచుకొంది.
- పాకిస్థాన్‌కు ప్రాదేశిక సమగ్రతను కాపాడుకునే విషయంలో తమ మద్దతు ఉంటుందని చైనా పునరుద్ఘాటించింది. పాకిస్తాన్‌కు తమ సహాయం కొనసాగుతుందని, ఆ దేశానికి అండగా ఉంటామని చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ హామీ ఇచ్చారు.
- పాక్‌పై తిరుగుబాటుతో ఉన్న బలూచిస్థాన్ గ్రూపు బీఎల్ఏ క్వెట్టా సహా కీలక ప్రాంతాలను స్వాధీనం చేసుకున్నట్టు ప్రకటించింది.
- సీమాంతర ఉగ్రవాదానికి ఐఎంఎఫ్ నిధులు వాడతారన్న భారత్ తీవ్ర అభ్యంతరాల మధ్య పాక్‌కు 100 కోట్ల డాలర్ల రుణం లభించింది.

## రాష్ట్రీయం

**మే 5 - మే 11**

- పోలవరం ప్రధాన డ్యామ్ డయాఫ్రమ్‌వాల్ నిర్మాణంలో సాంకేతిక లోపాలు లేవని స్పష్టత ఇచ్చారు.
- ఆంధ్రప్రదేశ్‌లో ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ, ప్రాసెసింగ్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు వ్యర్థాల నిర్వహణ, ఈ–వ్యర్థాల రీసైక్లింగ్ రంగంలో ప్రముఖ సంస్థ అయిన రీసస్టెయి నబిలిటీ రెల్డాన్‌తో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ (ఎస్ఏసీ) కీలక ఒప్పందం కుదుర్చుకుంది.
- వైశాఖ మాసంలో చిత్తూరులో నిర్వహించే నడి వీధి గంగమ్మ జాతరకు ఏర్పాట్లు పూర్తయ్యాయి.
- జమ్ముకశ్మీర్‌లో పాక్ సైన్యంతో పోరాడుతూ అగ్నివీర్ మురళీ నాయక్ ప్రాణాలను అర్పించాడు
- తెలంగాణలో జననాల్లో ఆడ శిశువుల సంఖ్య తగ్గుతోంది. 2019లో ప్రతి వెయ్యి మంది మగ శిశువులకు 953 మంది ఆడ శిశువులు పుడితే 2021లో ఆడ శిశువుల సంఖ్య 922కు పడిపోయింది.
- రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషన్ ప్రధాన సమాచార కమిషనర్(సీఐసీ)గా ఐఎఫ్ఎస్ అధికారి జి.చంద్రశేఖర్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు.
- 2025 యాసంగిలో తెలంగాణలో 79,96,302 ఎకరాల్లో వివిధ పంటలు సాగయ్యాయి.

## జాతీయం

**మే 5 - మే 11**

- భారత్, పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలతో కొనసాగుతున్న యుద్ధ వాతావరణం తాత్కాలికంగా శాంతించింది. కాల్పుల విరమణకు పాకిస్థాన్ ప్రతిపాదించగా అందుకు భారత్ అంగీకరించింది. రెండు దేశాల మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం మే3 సాయంత్రం 5 గంటల నుంచి అమల్లోకి వచ్చిందని భారత విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ తెలిపారు.
- అంతర్జాతీయ సమాజానికి, పాకిస్థాన్‌కు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టమైన సందేశం ఇచ్చారు. భారత్ ఎట్టి పరిస్థితుల్లో సరిహద్దు వద్ద దాడులను సహించదని. పాక్ ఆక్రమిత కశ్మీర్ అప్పగింతపై తప్ప మరో అంశంపై పొరుగు దేశంతో చర్చించబోమని తేల్చిచెప్పారు.





- రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీవో) శాస్త్రవేత్తలు సరిహద్దుల్లో నిర్వహించే క్లిష్టమైన సైనిక కార్యకలాపాల్లో మానవ ప్రమేయాన్ని తగ్గించి, ప్రాణనష్టాన్ని నివారించే లక్ష్యంతో హ్యూమనాయిడ్ రోబోను అభివృద్ధి చేస్తున్నారు.
- హైదరాబాద్‌లో ఈ నెల 10 నుంచి 31వ తేదీ వరకు జరిగే 'మిస్ వరల్డ్ – 2025' వేడుకలు హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఇండోర్ స్టేడియంలో ప్రారంభమయ్యాయి.




- పాక్ ఉల్లంఘనలకు పాల్పడితే కౌంటర్ ఆటాక్ ఇచ్చేందుకు వెస్ట్రన్ బోర్డర్స్‌లోని ఆర్మీ కమాండర్లకు భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది పూర్తి అధికారులు ఇచ్చారు. పాక్ కాల్పుల విరమణను ఉల్లంఘించడంపై ఆర్మీ కమాండర్లతో ద్వివేది సమావేశమై ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు.
- వీడీఐటీ వ్యవస్థాపకుడు డాక్టర్ జి. విశ్వనాథన్‌కు అమెరికాలోని రోచెస్టర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఆర్ ఐటీ) గౌరవ డాక్టరేట్ ఇచ్చింది.
- భవిష్యత్తులో భారత్‌లో జరిగే ఉగ్రదాడులను యుద్ధంగా పరిగణిస్తామని భారత ప్రభుత్వం హెచ్చరించింది.
- భారత్, పాకిస్తాన్ ఉద్రిక్తతల వేళ చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌తో మాట్లాడారు. ఇరు దేశాలు కాల్పుల విరమణకు కట్టుబడి ఉండాలని, భవిష్యత్తులో కూడా ఉద్రిక్తతలకు తావు ఇవ్వకూడదని సూచించారు.
- త్రిభాషా సూత్రంతో కూడిన జాతీయ విద్యా విధానం(ఎన్ఈపీ)–2020ను అమలు చేసేలా తమిళనాడు ప్రభుత్వాన్ని ఆదేశించాలంటూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని (పిల్) సుప్రీం కోర్టు కొట్టివేసింది.
- పహల్గాం ఉగ్రదాడి అనంతరం పాకిస్థాన్‌తో సింధు జలాల ఒప్పందాన్ని రద్దు చేసిన కేంద్రం, రాజస్థాన్, హరియాణా, హిమాచల్‌ప్రదేశ్, ఢిల్లీ రాష్ట్రాలకు సింధు జలాలను మళ్లించాలని నిర్ణయించింది
- పహల్గాం ఉగ్రదాడికి వ్యతిరేకంగా భారత్ చేస్తున్న ప్రతీకార దాడులలో జైషే మహ్మద్ అధినేత మసూద్ అజర్ సోదరుడు, కాందహార్ విమాన హైజాక్ సూత్రధారి అబ్దుల్ రవూఫ్ అజర్ మరణించాడు.
- ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు మే 27న కేరళను తాకనున్నాయని వాతావరణ శాఖ ప్రకటించింది.
- భారత క్రికెట్ జట్టు ఫైనల్‌లో శ్రీలంకను 97 పరుగుల తేడాతో ఓడించి ట్రై సిరీస్ గెలిచింది. భారత జట్టు వైస్ కెప్టెన్ స్మృతి మంధాన మహిళల వన్డేల్లో అత్యధిక సిక్సర్లు (54)కొట్టిన బ్యాటర్‌గా అవతరించింది

# విద్య, ఉద్యోగ సమాచారం




**జేఈఈ అడ్వాన్స్‌డ్ అడ్మిట్ కార్డులు**

దేశ వ్యాప్తంగా ఉన్న 23 ఐఐటీల్లో 2025–26 విద్యా సంవత్సరానికి సంబంధించి బీటెక్ ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే జేఈఈ అడ్వాన్స్‌డ్ 2025 పరీక్ష మే 18న దేశవ్యాప్తంగా జరగనుంది. జేఈఈ మెయిన్స్ రెండు విడతల్లో ప్రతిభ చూపిన తొలి 2.50 లక్షల మంది విద్యార్థులు మాత్రమే జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష . ఈ పరీక్షకు సంబంధించిన అడ్మిట్ కార్డులు మే 12వ తేదీ నుంచి 18 వరకు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచనున్నట్లు ఐఐటీ కాన్పూర్ తెలిపింది.

జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష రెండు పేపర్‌లు మే 18, 2025న నిర్వహించబడతాయి.

పేపర్ 1: ఉదయం 9:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:00 గంటల వరకు (3 గంటలు) ఉంటుంది.

పేపర్ 2: మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు (3 గంటలు) ఉంటుంది.

రెండు పేపర్‌లలోనూ ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథమెటిక్స్ సబ్జెక్టుల నుంచి ప్రశ్నలు ఉంటాయి. కంప్యూటర్ ఆధారిత పరీక్ష నిర్వహించబడుతుంది.

**UPSC 84 పోస్టులు భర్తీ**

కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న రీసెర్చ్ ఆఫీసర్, అసిస్టెంట్ మైనింగ్ ఇంజినీర్, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆర్కియాలజికల్ ఆర్కిటెక్ట్, ట్రైనింగ్ ఆఫీసర్, డిప్యూటీ సూపరింటెండింగ్ ఆర్కియాలజికల్ ఇంజినీర్ తదితర పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతూ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ కింద మొత్తం 84 పోస్టులను భర్తీ చేయనున్నారు. అర్హత గల అభ్యర్థులు




పోస్టులను అనుసరించి సంబంధిత విభాగంలో బీఆర్క్, బీటెక్, బీఈ, డిప్లొమా, బీఏఎంఎస్, బీయూఎంఎస్, ఎంఎస్సీ, ఎంఈ, ఎంటెక్‌లో ఉత్తీర్ణత కలిగిన వారు ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చు. అలాగే సంబంధిత విభాగంలో పని అనుభవం కూడా ఉండాలి. వయో పరిమితి కింద అభ్యర్థులకు 35 నుంచి 55 ఏళ్లుగా నిర్ణయించారు. ఆసక్తి కలిగిన వారు ఆన్‌లైన్ ద్వారా మే 29, 2025వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు ఫీజు కింద జనరల్ అభ్యర్థులు రూ.25 చెల్లించాలి. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఎలాంటి ఫీజు లేదు. ఎలాంటి రాత పరీక్ష లేకుండానే కేవలం ఇంటర్వ్యూ ఆధారంగా తుది ఎంపిక జరుగుతుంది. ఇతర వివరాలు https://upsc.gov.in/ ద్వారా చెక్ చేసుకోవచ్చు.

**తెలంగాణ ఈఏపీసెట్ ఫలితాలు విడుదల**

తెలంగాణలో రాష్ట్రంలో 2025–26 విద్యా సంవత్సరానికి ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన తెలంగాణ ఈఏపీసెట్ 2025 ఫలితాలు మే 11న విడుదలయ్యాయి. విద్యార్థులు సాధించిన ర్యాంకులు, మార్కులను అధికారిక వెబ్‌సైట్ https://eapcet.tgche.ac.in ద్వారా తెలుసుకోవచ్చు. ఇందుకోసం విద్యార్థులు ఈఏపీసెట్ హాల్ టికెట్ నెంబర్, రిజిస్ట్రేషన్ నెంబర్, పుట్టిన తేదీ వంటి వివరాలు ఎంటర్ చేయాలి.

**ఏపీ పాలిసెట్ కీ విడుదల**

ఏప్రిల్ 30వ తేదీన నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ పాలిటెక్నిక్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ – ఏపీ పాలిసెట్ ఫైనల్ ఆన్సర్ కీ విడుదలైంది. ఈ పరిక్ష ఫలితాలు త్వరలో విడుదల కానున్నాయి. అధికారిక వెబ్‌సైట్‌లో ఉన్న సమాచారం ప్రకారం మే మూడో వారంలో ర్యాంక్ కార్డ్‌లు విడుదల కానున్నాయి. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్ కాలేజీల్లోని డిప్లొమా (ఇంజినీరింగ్, నాన్– ఇంజినీరింగ్/ టెక్నాలజీ) సీట్లను పాలిసెట్ ర్యాంకు ఆధారంగా భర్తీ చేస్తారు.

**ఏపీ ఈసెట్ ప్రాథమిక కీ విడుదల**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఆంధ్రప్రదేశ్ ఇంజినీరింగ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఏపీ ఈసెట్) 2025 ప్రాథమిక కీ ఆన్సర్ కీ విడుదల చేసింది. ఈ ఆన్సర్ కీతో పాటు రెస్పాన్స్ షీట్స్, మాస్టర్ ప్రశ్న పత్రంతో కూడిన కీ అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరిచింది. విద్యార్థులు కీ పై అభ్యంతరాలను మే 10వ తేదీ మద్యాహ్నం 12 గంటల వరకు తెలుపవచ్చు. ఏపీ ఈసెట్ ప్రవేశ పరీక్ష మే 6వ తేదీన జరిగింది. దీని ద్వారా పాలిటెక్నిక్ డిప్లొమా, బీఎస్సీ (మ్యాథమేటిక్స్) అభ్యర్థులకు 2025–2026 విద్యా సంవత్సరానికి సంబంధించి బీఈ/ బీటెక్/ బీఫార్మసీ కోర్సుల్లో లేటరల్ ఎంట్రీ విధానంలో రెండో సంవత్సరంలో ప్రవేశాలు కల్పిస్తారు.

**ఏపీ గురుకుల ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదల**

ఏపీ గురుకుల 5వ తరగతి, ఇంటర్మీడియట్ ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. విద్యార్థులు ఆధార్ నంబర్, పుట్టిన తేదీ, మొబైల్ నంబర్ నమోదు చేసి అధికారిక వెబ్‌సైట్ ద్వారా ర్యాంక్ కార్డులను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. 5వ తరగతి, జూనియర్ ఇంటర్‌లో ప్రవేశాలకు 2025 సంత్సరానికి ఏపీఎస్‌డబ్ల్యూఆర్ ఈఐఎస్ ద్వారా ఈ పరీక్షను నిర్వహించారు. 5వ తరగతిలో 15,020 సీట్లకు గాను 32,823 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. ఇంటర్మీడియట్‌లో 13,680 సీట్లకు 32,733 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు.